The Notice and other relevant details are available on the Company's website https://shop.recodestudios.com/, the website of the Stock Exchange i.e. BSE Limited at www.bseindia.com and on the NSDL website at www.evoting.nsdl.com.

By Order of the Board
For Recode Studios Limited
Sd/-
Mukta Ahuja
Company Secretary & Compliance Officer
(M. +91- 95010-24205)

Place : Ludhiana
Date : July 20, 2026

R K SWAMY

R K SWAMY Limited
CIN: L74300TN1973PLC006304
Regd. Office: No. 19, Wheatcrofts Road, Nungambakkam, Chennai 600034
Corporate Office: Esplanade House, 29, Hazarimal Somani Marg, Fort, Mumbai 400 001
Phone No.: +91 (22) 4057 6499, **Email Id:** secretarial@rkswamy.com, **Website:** www.rkswamy.com

INFORMATION REGARDING THE 53RD ANNUAL GENERAL MEETING TO BE HELD THROUGH VIDEO CONFERENCING ("VC")/ OTHER AUDIO-VISUAL MEANS ("OAVM")

This is to inform that the 53rd Annual General Meeting ('AGM') of **R K SWAMY Limited** ('the Company') will be held on **Monday, August 17, 2026 at 2.30 P.M. (IST)** through VC/OAVM in compliance with the applicable provisions of the Companies Act, 2013 and the Rules made thereunder and the Securities and Exchange Board of India (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 ('SEBI Listing Regulation') read with all the applicable circulars on the matter issued by the Ministry of Corporate Affairs ('MCA') and the Securities and Exchange Board of India ('SEBI'), to transact the business set out in the Notice calling the AGM.

In compliance with the above, the Company will be sending the electronic copy of the Notice of the AGM and Annual Report for FY 2025-26 of the Company to the Members whose e-mail addresses are registered with the Company/ KFin Technologies Limited – Registrar and Share Transfer Agent of the Company ("RTA"), National Securities Depository Limited ('NSDL') and/or Central Securities Depository Limited ('CDSL') (collectively 'Depositories'). Additionally, pursuant to Regulation 36(1)(b) of the SEBI Listing Regulations, a letter will be sent to the Members whose email addresses are not registered providing the web-link of the Company's website, including the exact path, where complete details of the Notice of 53rd AGM and Annual Report for FY 2025-26 can be accessed.

The Notice and the Annual Report will be available on the Company's website at www.rkswamy.com, website of e-voting service provider at evoting.kfintech.com and on the website of the Stock Exchanges on which the shares of the Company are listed i.e. www.bseindia.com and www.nseindia.com

Voting Information:

Members can cast their vote remotely on the business as set forth in the Notice of the AGM through remote e-voting or through e-voting system at the AGM. The manner of e-voting remotely for members holding shares in dematerialised and physical mode will be provided in the Notice of the AGM.

Manner to register/update email addresses:

- **Members holding shares in Dematerialised Mode:** Register/ update their email id, mobile number and bank account details with their respective Depository Participant.
- **Members holding shares in Physical Mode:** Register/ update their email id by submitting ISR form along with relevant documents with the Company's Registrar and Share Transfer Agent, KFin Technologies Limited, Selenium Building, Tower-B, Plot No 31 & 32, Financial District, Nanakramguda, Serilingampally, Hyderabad, Rangareddy, Telangana, India – 500032. ISR forms can be downloaded by following the URL https://www.rkswamy.com/pdf/ISR-1.pdf and at https://ris.kfintech.com/clientservices/isc/isrforms.aspx

The members may note that Board of Directors of the Company at their meeting held on May 19, 2026 have inter alia approved and recommended payment of final dividend of Rs. 2/- (40%) equity share of the face value of Rs. 5 /- each for the financial year ended March 31, 2026, subject to the approval of members at the ensuing AGM. The Company has fixed **Friday, July 31, 2026, as the 'Record date'** for determining entitlement of Members to final dividend for FY 2025-26.

Members holding shares in physical/demat form are required to submit their bank account details, if not already registered, as mandated by the SEBI.

SEBI has made it mandatory to use the bank account details furnished by the Depositories and the bank account details maintained by the RTA for payment of dividend to the members electronically. The Dividend will be paid electronically only to those members who have registered their bank account details. The members holding shares in physical form/demat form shall be paid dividend only through electronic mode subject to their folios being KYC compliant as per the SEBI requirements.

For **R K SWAMY Limited**
Sd/-
Aparna Bhat
Company Secretary & Compliance Officer
Membership No.: A19995

Date: July 19, 2026
Place: Mumbai

ఇంజినీరింగ్ విద్యా వ్యవస్థలో అక్రమాలను అరికట్టాలి

విద్యా ప్రమాణాలను కాపాడాలి

అధ్యాపకులకు న్యాయం చేయాలి : డీఏటీఏ సమావేశంలో వక్తలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంజినీరింగ్ విద్యా వ్యవస్థలో అక్రమాలను అరికట్టాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో డెమొక్రటిక్ ఆల్ టీచర్స్ అసోసియేషన్ (డీఏటీఏ) గౌరవాధ్యక్షులు వెంకటదాసు అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు మేధావులు, విద్యావేత్తలు, ప్రొఫెసర్లు, న్యాయవాదులు, ఉద్యమకారులు, విద్యార్థి నాయకులు పాల్గొని మాట్లాడారు.

విద్యా ప్రమాణాలను కాపాడాలనీ, అధ్యాపకులకు న్యాయం చేయాలని వారు కోరారు. సమావేశంలో జస్టిస్ చంద్రకుమార్, మానవ హక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలరాజు, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ విజయ్, హైకోర్టు అడ్వకేటు వెంకటరమణ, కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి ఆల్ ఇండియా కన్వీనర్ బండారు లక్ష్మయ్య, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కె.శ్రీనివాసులు, ప్రొఫెసర్ అన్వర్ ఖాన్, డీఏటీఏ రాష్ట్ర అధ్యక్షులు మహ్మద్ మొహినొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యను ప్రయివేటు యాజమాన్యాలు నాశనం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ మహ్మద్ మొహినొద్దీన్ ను తొలగించచడాన్ని ఖండించారు. ప్రయివేటు యాజమాన్యాలు యూజీసీ, ఏఐసీటీఈ నిబంధనలను కాలరాస్తున్నాయని విమర్శించారు. నిబంధనల మేరకు అధ్యాపకుల నియామకం చేపట్టడం లేదని ఆరోపించారు. అధ్యాపకులకు సరైన వేతనాలివ్వని ప్రయివేటు కాలేజీల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఒయు వీసీ ప్రయివేటు యాజమాన్యాలకు తొత్తుగా వ్యవహ రిస్తున్నారని ప్రొఫెసర్ వెంకటదాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

డిపెండెంట్ ఉద్యోగాలు ఇచ్చే వరకు ఉద్యమం

కల్వకుంట్ల కవిత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మెడికల్ అన్ ఫిట్ కోసం దరఖాస్తు చేసుకున్న 2 వేల మంది కార్మికుల వారసులకు ఉద్యోగాలు ఇచ్చేంత వరకు తెలంగాణ రక్షణ సేన ఉద్యమిస్తుందని ఆ పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. మెడికల్ బోర్డు నిర్వహించకుంటే నిరవధిక నిరాహార దీక్ష చేస్తానని టీఆర్ఎస్ హెచ్చరించడంతో ప్రభుత్వం రెండు రోజుల పాటు నామమాత్రంగా మెడికల్ బోర్డు నిర్వహించిందని తెలిపారు. 2 వేల మంది కార్మికులు మెడికల్ బోర్డు కోసం ఎదురు చూస్తుంటే కేవలం 120 మంది కార్మికుల పేర్లు మాత్రమే ప్రకటించిందని ఆక్షేపించారు. అందులోనూ 28 మంది కార్మికులకు తమను మెడికల్ బోర్డుకు పిలిచారనే సమాచారం కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పిలిచిన వారిలో కేవలం 20 శాతం మందినే అన్ ఫిట్ చేశారని తెలిపారు. సింగరేణిని కాపాడాలని, కార్మికులకు మంచి చేయాలని, వారికి భరోసా ఇవ్వాలన్న ఉద్దేశం ప్రభుత్వానికి లేదని విమర్శించారు. కాంట్రాక్టర్ల నుంచి వచ్చే కమీషన్ల కోసం సీఎం, డిప్యూటీ సీఎం కక్కుర్తి పడి సింగరేణి సంస్థను నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని కవిత ఆరోపించారు. గతంలో మాదిరిగానే అన్ ఫిట్ ప్రక్రియను కొనసాగించాలని డిమాండ్ చేశారు. కోల్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలు ప్రతి నెలా రెండు సార్లు మెడికల్ బోర్డు పెట్టించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కోల్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలను నిలదీయాలని ఆమె హెచ్ఎంఎస్, టీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

ట్రైనీ ఐపీఎస్‌పై లైంగిక వేధింపులు

అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

నవతెలంగాణ-రాజేంద్రనగర్

తోటి ట్రైనీ మహిళా ఐపీఎస్‌ను లైంగికంగా వేధించిన ఘటన రంగారెడ్డి జిల్లా అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శివరాంపల్లిలోని నేషనల్ పోలీస్ అకాడమీలో ఉదయ కృష్ణారెడ్డి అనే ట్రైనీ ఐపీఎస్ తన తోటి మహిళా ట్రైనీ ఐపీఎస్‌ను కొంతకాలంగా లైంగికంగా వేధిస్తున్నాడు. ఫోన్‌లో అసభ్యకరమైన మెసేజ్‌లు పెడుతున్నాడు. అంతేకాదు. ఆ మహిళా ఐపీఎస్ వీడియోలను, ప్రయివేట్ వీడియోలను ఆమె భర్తకు పంపి నిత్యం వేధింపులకు గురి చేస్తున్నాడు. ఈ నెల 9న బలవంతంగా జుట్టు పట్టుకొని గదిలోకి లాగి మెడపై కత్తితో బెదిరించాడు. దాంతో బాధితురాలు అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దాంతో ఉదయ్ కృష్ణారెడ్డిపై బీఎన్ఎస్ 74, 75, 77, 315(2), ఐటీ యాక్ట్ 66(c) కింద 6 అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. ఉదయ్ కృష్ణారెడ్డి వాంగ్మూలాన్ని కూడా పోలీసులు రికార్డు చేయబోతున్నారు. దేశంలోని అత్యున్నత పోలీస్ శిక్షణా కేంద్రాల్లో ఇలాంటి ఘటన చోటు చోటుచేసుకోవడంతో పోలీస్ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది.

ఉపాధ్యాయులకు శాశ్వత బదిలీల యాక్ట్ రూపొందించాలి

ఎస్టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సదానందం గౌడ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరహాలో తెలంగాణలో కూడా ఉపాధ్యాయులకు శాశ్వత ప్రాతిపదికన బదిలీల యాక్ట్ రూపొందించాలని ఎస్టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జి. సదానందం గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాద్ కాచిగూడలోని ఎస్టీయూ భవన్ లో నిర్వహించిన 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే కొత్త పీఆర్సీని ప్రకటించి ఆరు నెలలలోపు సిఫారసులను అమలు చేస్తామని ఇచ్చిన ఎన్నికల మ్యానిఫెస్టో హామీని నిలబెట్టుకోవాలని కోరారు. గత ప్రభుత్వం 5 శాతం మధ్యంతర భృతి ఇస్తూ 2023 అక్టోబర్ 2వ తేదీన పీఆర్సీ కమిటీ వేసినట్టు గుర్తు చేశారు. ఉద్యోగులకు నూతన హెల్త్ స్కీమ్ అమలు చేయడంలో ప్రభుత్వం సఫలీకృతమైందంటూ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా విద్యాశాఖలో ఇంటర్ లోకల్ డిప్యూటేషన్లకు సంబంధించిన జీవో 190 అమలు చేయాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. పెండింగ్ లో ఉన్న ఐదు డీఏలను, వివిధ రకాల బిల్లులను సత్వరమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ మాసంలో సంఘ 80 వసంతాల ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాష్ట్ర స్థాయిలో ఘనంగా నిర్వహించనున్నట్టు తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుట్టు గజేందర్, ఆర్థిక కార్యదర్శి సయ్యద్ సాబేర్ అలి, నాయకులు యం. పర్వత్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, కృష్ణా రెడ్డి, పోల్ రెడ్డి, రాధ జయ లక్ష్మి, వీర రాఘవులు, పరమేశ పాల్గొన్నారు.

నోట్.... ఫోటో హార్డ్ ఫోల్డర్ లో ఉంది.

'సీజనల్' వార్..!

వ్యాధుల ప్రబలకుండా ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌ల ఏర్పాటు

180కి పైగా హై రిస్క్ ఏరియాలపై ప్రత్యేక దృష్టి

అప్రమత్తమైన జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

సీజనల్ వ్యాధుల కాలం ప్రారంభమైంది. అడపాదడపా కురుస్తున్న వర్షాలతో వ్యాధుల వ్యాప్తి పెరిగే అవకాశముంది. ప్రధానంగా డెంగ్యూతోపాటు విష జ్వరాలు, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధులు వ్యాప్తి చెందుతాయనే ఆందోళన నెలకొంది. ప్రస్తుతం పెద్దగా ప్రభావం లేకున్నా గత అనుభవాల దృష్ట్యా సిటీకి డెంగ్యూ ప్రమాదం పొంచి ఉండటం, ఏటా వేలల్లో డెంగ్యూ కేసులు నమోదవుతుండటంతో హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. సిటీజనులు వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

రాపిడ్ రెస్పాన్స్ టీమ్‌ల ఏర్పాటు

హైదరాబాద్ నగరంలో ఏటా సీజనల్ వ్యాధులు ప్రబలుతూ ప్రజలు ఆస్పత్రుల పాలవుతూనే ఉన్నారు. డెంగ్యూ కేసులు ఏటా 1500కు పైగా నమోదవుతూనే ఉన్నాయి. డయేరియా, విషజ్వరాల బారిన ప్రజలు పడుతూనే ఉన్నారు. ఈసారి జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా స్థానికంగా, జిల్లా రాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లను ఏర్పాటు చేశారు. ప్రజల్లో అవగాహన పెంచడం, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించడం, ఆరోగ్యంపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం, పారిశుధ్యాన్ని మెరుగుపరచడం లాంటి కార్యక్రమాలు చేపడుతున్నారు. గతంలో ఎక్కువగా సీజనల్ వ్యాధులు ప్రబలిన ప్రాంతాలతోపాటు ఈసారి 180కి పైగా హై రిస్క్ ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సిద్ధమైంది. జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో కంట్రోల్ రూంను సైతం త్వరలో ఏర్పాటు చేయనున్నారు.

ఏటా తప్పని డెంగ్యూ బెంగ

సిటీలో ఏటా డెంగ్యూ కేసులతో ప్రజలు ఇబ్బంది పడుతూనే ఉన్నారు. పెద్దగా మరణాలు నమోదవకపోయినా.. రోగులు ఆస్పత్రుల పాలై ఆర్థికంగా నష్టపోతూనే ఉన్నారు. 10 మి.లీ. నీటిలో కూడా డెంగ్యూ జ్వరానికి కారకమైన ఏడిస్ ఈజిప్ట్ దోమ పెరుగుతుందని.. పగటి పూట మాత్రమే కుట్టే ఈ దోమ కారణంగా జిల్లాలో కేసులు నమోదవుతున్నాయని వైద్యులు చెబుతున్నారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ లెక్కల ప్రకారం 2024లో 2,513 డెంగ్యూ కేసులు నమోదు కాగా, 2025లో 1,481 కేసులు, 2026లో గడిచిన ఆరు నెలల్లో 136 కేసులు నమోదయ్యాయి. డెంగ్యూ బారినపడకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచిస్తున్నారు. ఇంటి ఆవరణలో పూల కుండీలు, రోళ్లు, టైర్లలోనే కాక కొబ్బరి బొండాలు, కూలర్లలో నీరు నిల్వ ఉండకుండా చూడాలి. లేకపోతే అందులో లార్వా వృద్ధి చెంది డెంగ్యూ కారక దోమ పుడుతుంది. కిటికీలకు, తలుపులకు జాలి తలుపులు ఏర్పాటు చేసుకుంటే దోమల బారిన పడకుండా కాపాడుకోవచ్చు. మూడు రోజులు దాటినా జ్వరం తగ్గకపోగా, ఒళ్లు నొప్పులు, నీరసం, రక్తస్రావం, కడుపునొప్పి, బీపీ వంటి లక్షణాలు ఉంటే ఆస్పత్రిలో సంప్రదించాలని అధికారులు సూచిస్తున్నారు.

సంవత్సరం	మలేరియా	డెంగ్యూ	చికున్‌గున్యా
2024	82,	513	156
2025	181	481	77
2026	02	136	0

దోమల వృద్ధిని అరికట్టాల్సిందే

పారిశుధ్య నిర్వహణ లోపం, కలుషిత నీరు తాగడం, దోమలు కుట్టడం ద్వారా సీజనల్ వ్యాధులు వస్తుండగా అధికారులు వీటిపైనే దృష్టి సారించారు. లోతట్టు ప్రాంతాలు, ఇంటి పరిసరాల్లో వర్షపునీరు, మురుగునీరు నిల్వకుండా చర్యలు చేపట్టేలా, ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా అవగాహన కల్పిస్తున్నారు. వర్షాలతో నీరు కలుషితమవుతుందని, ఈగలు వాలిన, నిల్వ చేసిన ఆహారం తీసుకుంటే ఫుడ్ పాయిజన్, ఇతర వ్యాధుల బారిన పడాల్సి వస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. బయటి ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలని, వేడిగా ఉండే ఆహారమే తీసుకోవాలని, కాచి చల్లార్చిన నీటినే తాగాలని సూచిస్తున్నారు.

సిటీలోని అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగులకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించేందుకు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కృషి చేస్తోంది. రక్త నమూనాలు సేకరించి నారాయణగూడలోని తెలంగాణ డయాగ్నోస్టిక్ కు పంపిస్తున్నారు. పరీక్షా ఫలితాలను రోగి మొబైల్‌కు మెసేజ్ రూపంలో వెంటనే చేరవేస్తున్నారు. మలేరియా, డెంగీ, టైఫాయిడ్, చికున్‌గున్యా లాంటి సీజనల్ వ్యాధులను నిర్ధారించిన వెంటనే వైద్యులు అప్రమత్తమై వారికి వైద్యం అందించేలా ర్యాపిడ్ రెస్పాన్స్ టీంలను సైతం ఏర్పాటు చేశారు.

ముందుజాగ్రత్తలు తీసుకుంటున్నాం

జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌ల ద్వారా సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న ఏరియాలపై ప్రత్యేక దృష్టి సారించి వైద్య పరీక్షలు నిర్వహించేలా ఏర్పాట్లు చేశాం. గతేడాది డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారిస్తాం. వరద ముంపు ప్రాంతాల ప్రజలకు ముందస్తు అవగాహన కల్పించేలా ఏర్పాటు చేశాం. ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించేలా ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నాం. జిల్లాలో 180కి పైగా హై రిస్క్ ఏరియాలను గుర్తించాం. వీటిపై ప్రత్యేక దృష్టి సారించాం.

డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డీఎంఅండ్‌హెచ్‌ఓ, హైదరాబాద్

మహిళా రిజర్వేషన్ చట్టాన్ని వెంటనే అమలు చేయాలి

ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే నిర్ణయం తీసుకోవాలి : మహిళా రిజర్వేషన్ సంయుక్త కార్యాచరణ కమిటీ డిమాండ్

సీపీఐ(ఎం),బీఆర్ఎస్, సీపీఐ, మాస్‌లైన్ నేతలకు వినతిపత్రాల అందజేత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డీలిమిటేషన్, 2011 జనగణనతో సంబంధం లేకుండా మహిళా రిజర్వేషన్ చట్టం అమలుకు అవసరమైన చర్యలను ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే చేపట్టాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, పీఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు అనసూయ, ఎస్ఎఫ్ఏడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.జ్యోతి, పీఓడబ్ల్యూ 2 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వరూప, సిఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. జ్యోతి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్‌లో సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారకరామారావు(కేటీఆర్), సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.రమకు వినతిప్రతాలను మహిళా సంఘాల ప్రతినిధులు అందజేశారు. అనంతరం మహిళా సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ...కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ(ఎం), సీపీఐ ఎంపీలు తమ డిమాండ్లకు మద్దతు ప్రకటించాలనీ, పార్లమెంట్ మహిళల తరపున గళం వినిపించాలని కోరారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో జనాభా లెక్కలు, పునర్విభజన నుంచి మహిళా రిజర్వేషన్ అమలును వేరుచేసే సవరణను ఆమోదించాలని డిమాండ్ చేయాలని విన్నవించారు. దీనివల్ల పార్లమెంటు, శాసనసభలలో మూడింట ఒక వంతు సీట్ల రిజర్వేషన్ తక్షణమే అమలు అవుతుందని తెలిపారు. శాసనసభలలో మహిళా ఎమ్మెల్యేల సగటు సంఖ్య 10 శాతం కంటే తక్కువగా ఉన్నదని ఎత్తిచూపారు. అనేక శాసనసభలకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఇటువంటి చర్య యొక్క ఆవశ్యకతను ఎంత చెప్పినా తక్కువేనన్నారు. రాజ్యాంగం 106వ సవరణ చట్టానికి సవరణ చేయడం ద్వారా మాత్రమే దీనిని సాధించగలమని చెప్పారు. 2023 చట్టం అమలును మరింత ఆలస్యం చేసే, సమాఖ్య, ప్రజాస్వామ్య స్వరూపాన్ని ప్రమాదంలో పడేసే అంశాలతో మహిళా రిజర్వేషన్లను ముడిపెట్టే ఏ ప్రతిపాదననైనా ఓడించడానికి పార్లమెంటులో చొరవ తీసుకోవాలని ఆయా పార్టీల నేతలను కోరారు. వినతిపత్రాలు అందజేసిన వారిలో ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు ఆర్. అరుణ జ్యోతి, ఐద్వా రాష్ట్ర సహాయకార్యదర్శి కె.ఎన్.ఆశాలత, పి. శశికళ, తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీ కుటుంబాలను లెక్కించాల్సిందే

కుల గణనకై పార్లమెంట్ లో పోరాడుతాం : మహేశ్ కుమార్ గౌడ్

నవతెలంగాణ బ్యూరో - హదరాబాద్

వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో ప్రస్తుతం జరుగుతున్న జనగణలో ఓబీసీ కుటుంబాలను లెక్కించాలని, బీసీ కుల గణన చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ తరపున పార్లమెంటు లో పోరాడుతామని టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఆగస్టు 7న బెంగుళూరులో జరిగే జాతీయ ఓబీసీ మహాసభలకు హాజరు కావాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలోని బీసీ ప్రతినిధుల బృందం ఆదివారం హైదరాబాద్ లో మహేశ్ కుమార్ గౌడ్ ను కలిసి ఆహ్వానించారు. అనంతరం మహాసభలను విజయవంతం చేయాలని వాల్ పోస్టర్ ను జాజుల శ్రీనివాస్ గౌడ్ తో కలిసి మహేష్ కుమార్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ దేశంలో బీసీలకు చట్టబద్ధమైన హక్కులు దక్కాలంటే జాతి జనగణలో సమగ్ర కులగణన చేపట్టి బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో దామాషా పద్ధతిలో రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేదే నిజమైన జర్నలిజం

తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మెన్ కె.శివసేనారెడ్డి

నిరంతర అధ్యయనంతోనే జర్నలిజంలో ఎదుగుదల

తెలంగాణ మీడియా అకాడమీ చైర్మెన్ శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేదే నిజమైన జర్నలిజం అని తెలంగాణ స్పోర్ట్స్ అకాడమీ చైర్మెన్ కె.శివసేనా రెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని నాంపల్లిలో గల తెలంగాణ మీడియా అకాడమీ ఆడిటోరియంలో జర్నలిస్టుల వృత్తి నైపుణ్యాలను మెరుగుపర్చే శిక్షణా తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శివసేనారెడ్డి మాట్లడుతూ..మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్టులు తమ వృత్తి నైపుణ్యాలను నిరంతరం పెంపొందించుకోవాలని సూచించారు. మీడియా ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమని చెప్పారు. రాజకీయ, అధికార ఒత్తిళ్లకు లొంగకుండా ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని వాస్తవాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఫేక్ న్యూస్ వ్యాప్తి పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో వాస్తవ నిర్ధారణ (ఫ్యాక్ట్ చెకింగ్), నైతిక విలువలు, విశ్వసనీయతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. చిన్న పత్రికలు, డిజిటల్ మీడియా, యూట్యూబ్ వేదికల్లో పనిచేసే జర్నలిస్టుల్లోనూ విశేష ప్రతిభ ఉందని, నిజాయితీతో పనిచేసే వారికి గుర్తింపు తప్పకుండా లభిస్తుందని చెప్పారు. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఎంతటి అనుభవమున్నప్పటికీ జర్నలిస్టులు మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం, చట్టాలు, సామాజిక అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. గ్రామీణ జర్నలిస్టుల వృత్తి నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు రాష్ట్రవ్యాప్తంగా మీడియా అకాడమీ శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు. సీనియర్ జర్నలిస్టులు దిలీప్ రెడ్డి, మార్కండేయ, సుధాకర్ రెడ్డి, గోవింద్ రెడ్డి డిజిటల్ జర్నలిజం, సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ), మీడియా నైతిక విలువలు, సమకాలీన జర్నలిజం అంశాలపై అవగాహన కల్పించారు. .ఇతర నిపుణులు జర్నలిజంలో వృత్తి నైతిక విలువలు, వార్తా రచనలో ప్రమాణాలు, డిజిటల్ యుగంలో జర్నలిస్టులు అనుసరించాల్సిన బాధ్యతలు, మానవ అక్రమ రవాణా, బాల కార్మిక వ్యవస్థ, వెట్టి చాకిరి నిర్మూలన, బాధితుల పునరావాసంలో మీడియా పోషించాల్సిన పాత్రపై సమగ్రంగా వివరించారు. అనంతరం సామాజిక సందేశంతో రూపొందిన "నెరవేరిన కల" ఫీచర్ చిత్రాన్ని ప్రదర్శించారు. శిక్షణాశిబిరంలో తెలంగాణ మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వరరావు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మధు, తదితరులు పాల్గొన్నారు.

మార్చి 31 నాటికి12 కోట్ల పనిదినాలు

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు సమగ్ర కార్యాచరణ

పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి దాన కిషోర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మార్చి 31 నాటికి 12 కోట్ల పనిదినాలు కల్పించాలని లక్ష్యంగా నిర్ణయించి అమలు చేస్తున్నామని పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి దానకిషోర్ అన్నారు. వీబీ గ్రామ్ జీ అమలుపై ఆదివారం హైదరాబాద్‌లోని సచివాయలయంలో ఆ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. జూలై నుంచి అక్టోబర్ వరకు తొలి దశలో 4.5 కోట్ల పనిదినాలు సృష్టించేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. ప్రస్తుతం రోజుకు 2.5 లక్షల మంది కూలీలకు ఉపాధి లభిస్తుండగా, మరో 2.5 లక్షల పనిదినాలను అదనంగా కల్పించి రోజుకు 5 లక్షల మందికి ఉపాధి అందించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో సంభవించే పరిస్థితులను ఎదుర్కొనేందుకు కూలీలకు పని దినాలు పెంచనున్నట్టు పేర్కొన్నారు. నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, కరువు నివారణ చర్యలను రాష్ట్రవ్యాప్తంగా చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించామని తెలిపారు. 9.60 లక్షల ఇంకుడు గుంతలు, 25 వేల పంట కుంటలు, 5 వేల ఊట కుంటలు, 5 వేల బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాలు ఈ సీజన్‌లో చేపట్టనున్నామని వివరించారు. వనమహోత్సవం, గ్రామ పంచాయతీ, వీఓ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణ పనులను కూడా వేగవంతం చేయనున్నామని తెలిపారు. తెలంగాణ జలసిరి కార్యక్రమం కింద ప్రతి గ్రామంలో భూగర్భ జలాల పెంపు, నీటి వనరుల సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. వీబీ గ్రామ్ జీని సమర్థవంతంగా అమలు చేసేందుకు రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ పంచాయతీ వరకు అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు నిబద్ధతతో పని చేయాలనిసూచించారు.

అంతరాయం లేని ఆరోగ్యలక్ష్మి కార్యక్రమం

మహిళా, శిశు సంక్షేమ శాఖ సంచాలకులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆరోగ్యలక్ష్మి కార్యక్రమం ఎలాంటి అంతరాయం లేకుండా అమలవుతున్నదని మహిళా, శిశు సంక్షేమ శాఖ సంచాలకులు తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటనలో డైరెక్టర్ పథకం గురించి వివరాలను వెల్లడించారు. జులైలో మొదటి బ్యాచ్ లో 1.2 కోట్ల ఇండెంట్ ఉండగా 99.5 శాతం గుడ్లను సరఫరా చేసినట్టు తెలిపారు. రెండో బ్యాచ్ లో భంగా గుడ్ల పంపిణీ ఈ నెల 16న ప్రారంభమైనట్టు వెల్లడించారు. సరఫరా చేసిన గుడ్లకు సంబంధించిచన బిల్లులకు చెల్లింపులు చేస్తున్నారనీ, అదే విధంగా పెండింగ్ లో ఉన్నవాటిని త్వరలోనే క్లియర్ చేస్తారని వెల్లడించారు.

NOTICE: Special Window for
Re-lodgment of Physical Share Transfers

In accordance with SEBI Circular No. HO/38/13/11(2)2026-MIRSD-POD/I/3750/2026 dated January 30, 2026, shareholders of Transport Corporation of India Limited (TCI) are hereby informed that a Special Window has been further opened for re-lodgment of transfer requests of physical shares.

🗓️ Window Period: February 05, 2026 to February 04, 2027

This facility is available only for transfer deeds lodged prior to 1st April 2019, which were rejected, returned, or left unattended due to deficiencies in documents or process. Key Details:

* Re-lodged shares will be transferred only in dematerialized (demat) mode.
* Shareholders must have a demat account and submit their Client Master List (CML) along with transfer documents and share certificates.

📫 Submit your documents to:

M/s. KFin Technologies Limited (Unit: Transport Corporation of India Limited)

Selenium Building, Tower B, Plot No. 31 & 32, Financial District, Nanakramguda, Serilingampally, Hyderabad – 500032

Tel: +40 67162222 | Toll-Free: 1800 309 4001
📧 Email: einward.ris@kfintech.com

For more information, visit www.tcil.com or write to secretarial@tcil.com.

#TCI #SEBI #InvestorAwareness #InvestorUpdate #Demat #PhysicalShares #SEBIIndia

TCI
LEADERS IN LOGISTICS

Transport Corporation of India Ltd.
CIN: L70109TG1995PLC019116
Regd. Office : Flat Nos. 306 & 307, 1-8-271 to 273, 3rd Floor, Ashoka Bhoopal Chambers, S. P. Road, Hyderabad - 500 003 (Telangana)
Corp. Office : TCI House, 69 Institutional Area, Sector-32, Gurugram -122 001, Haryana
Tel: +91 124 2381603-06
E-mail : secretarial@tcil.com, Website: www.tcil.com

NOTICE TO SHAREHOLDERS

SPECIAL WINDOW FOR TRANSFER AND DEMATERIALISATION OF PHYSICAL SECURITIES

In accordance with SEBI Circular No. HO/38/13/11(2)2026-MIRSD-POD/ I/3750/2026 dated January 30, 2026, shareholders of Transport Corporation of India Limited ("Company") are hereby informed that a special window has been further opened for a period of one year from February 05, 2026 to February 04, 2027 to facilitate re-lodgement of transfer requests of physical shares. This facility is available only for re-lodgement of transfer deeds lodged prior to April 1, 2019 and which were rejected, returned, or not attended due to deficiencies in documents/ process/ or otherwise.

Eligible shareholders may submit their transfer deeds, original share certificates along with other requisite documents to the Company's Registrar and Share Transfer Agent ("RTA") i.e. M/s. KFin Technologies Limited (Unit: Transport Corporation of India Limited) at Selenium Building, Tower B, Plot No. 31 & 32, Financial District, Nanakramguda, Serilingampally, Hyderabad - 500032. Tel: +4067162222; Email id: eniward.ris@kfintech.com, Toll Free Number: 1800 309 4001.

Re-lodged shares will be transferred only in demat mode upon submission of complete and valid documents and subject to verification of the same by RTA/ Company and shall be under lock-in for a period of one year from the date of registration of transfer. Such securities shall not be transferred/ lien-marked/ pledged during the said lock-in period. The shareholder must have a demat account and provide his/ her Client Master List (CML), along with the transfer documents and share certificates, while lodging the documents for transfer with the Company's RTA.

For and on behalf of Transport Corporation of India Limited
Sd/-
(Hansa Sharma)
Company Secretary & Compliance Officer
M. No.: A42616

Place: Gurugram
Date: July 20, 2026